

2 లో..

ఐదు రోజుల పని దినాలు అమలు చేయాలి


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

బుధవారం 28 జనవరి 2026 పేజీలు : 14




డయేరియా నివారణకు ఆరోగ్య శిబిరం

# నిర్వహించాలి

**ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలి**

**కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 27(ప్రజాజ్యోతి):మోతె మండలం సిరికొండ గ్రామంలో డయేరియా కేసులు పూర్తిగా నివారించే వరకు ఆరోగ్య శిబిరం నిర్వహించాలని, ఎప్పటికప్పుడు ...మిగతా 2లో

## గంగాధర్‌కు ఘన నివాళి

మిర్యాలగూడ, జనవరి 27,( ప్రజాజ్యోతి ): స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ సైనికుడు, దివంగత కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తిరునగరు గంగాధర్ 6వ వర్ధంతి సందర్భంగా



పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనంగా నివాళు లర్పించారు. స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, గంగాధర్ కుమారుడు మాజీ మున్సిపల్ చైర్మన్ భార్గవ్ లతో కలిసి పట్టణంలోని సాగర్ రోడ్డులో ఉన్న గంగాధర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీకి గంగాధర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## మార్కండేశ్వర స్వామి ఆలయంలో ఆధ్యాత్మిక వైభవం

భక్తి శ్రద్ధలతో ఘనంగా సహస్ర ఘటాభిషేకం

స్వామి కృపతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



2 లో..

## టపాసుల రా మెటీరియల్ తయారీ పరిశ్రమలో అగ్నిప్రమాదం

2 లో..



మున్సిపల్ ఎన్నికల్లో

# కాంగ్రెస్ జెండాను ఎగర వెయాలి

10 లో..

**టికెట్లు రాని వాళ్లకు తగిన న్యాయం చేస్తాం**

**అన్ని వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి**

**బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ - వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్**




మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. సోమవారం హాలియా పట్టణంలోని లక్ష్మీ నరసింహా గార్డెన్స్ లో మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన మున్సిపల్ సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాలియా, నందికొండ మున్సిపాలిటీలలో గల 24 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు

# ఐదు రోజుల పని దినాలు అమలు చేయాలి

**కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరిని వీడాలి**

**కోదాడలో ప్రశాంతంగా ఆల్ ఇండియా బ్యాంక్ బంద్**

**బ్యాంకు ఉద్యోగుల డిమాండ్**



**కోదాడ టౌన్, జనవరి 27 ( ప్రజా జ్యోతి):**

ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో వారానికి ఐదు రోజుల పని దినాలను తక్షణమే అమలు చేయాలని కోరుతూ కోదాడలో అన్ని బ్యాంకుల యూనియన్లు పట్టణంలో బంద్ ను నిర్వహించారు. మంగళవారం ఆల్ ఇండియా అసోసియేషన్ ఇచ్చిన పిలుపుమేరకు స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధాన శాఖ ఎదుట వివిధ బ్యాంకుల ఉద్యోగులు, సిబ్బంది పెద్ద ఎత్తున తరలి వచ్చి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఐదు రోజుల పని దినాల డిమాండ్ ఎప్పటి నుంచో పెండింగ్?లో ఉందని, కేంద్ర ప్రభుత్వం దీనిపై మొండి వైఖరి వీడాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బ్యాంకుల్లో సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని, దీనివల్ల ఉన్న ఉద్యోగులపై పని ఒత్తిడి విపరీతంగా పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి, కొత్త నియామకాలు చేపట్టాలని వారు కేంద్రాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ నిరసన కార్యక్రమంలో మేనేజర్ శివకుమార్, చీఫ్ మేనేజర్ వీరస్వామి, శంకర్, వెంకటరత్నం, ఉమా మహేష్, చిట్టిబాబు, రాము, నందన్ రెడ్డి, సౌజన్య, రమ్య, సాయి వివిధ బ్యాంకుల ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు. పాల్గొన్నారు.

# మార్కండేశ్వర స్వామి ఆలయంలో ఆధ్యాత్మిక వైభవం

**భక్తి శ్రద్ధలతో ఘనంగా సహస్ర ఘటాభిషేకం**

**స్వామి కృపతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి**

**- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**







**భూదాన్ పోచంపల్లి, జనవరి 27 (ప్రజాజ్యోతి):**

పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయంలో 49వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం సహస్ర ఘటాభిషేకం, పొన్నాసేవలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి భక్తుల తాకిడి అధికంగా ఉండగా, ఆలయం భక్తిశ్రద్ధలతో మార్మోగింది. ఈ సందర్భంగా శివపంచాయతన యజ్ఞం, పూర్ణాహుతి, ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు వేదమంత్రోచ్చారణల మధ్య భక్తిపూర్వకంగా నిర్వహించారు. అనంతరం స్వామివారి శోభాయాత్రను పట్టణ వీధుల గుండా అత్యంత వైభవంగా నిర్వహించగా, భక్తులు హారతులు, భజనలతో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథిగా హాజరైన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు సామాజిక ఐక్యతను బలోపేతం చేస్తాయని తెలిపారు. శ్రీ మార్కండేశ్వర స్వామి కృపతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తడక వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు భారత లవ కుమార్, మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ కళ్లెం రాఘవరెడ్డి, జిల్లా నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, తడక రమేష్, ఆలయ అధ్యక్షులు డాక్టర్ సీత సత్యనారాయణ, ఉపాధ్యక్షులు భారత ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి అంకం యాదగిరి, సహాయ కార్యదర్శి గుర్రం కృష్ణ, కోశాధికారి ఇంజమూరి యాదగిరి, ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డయేరియా నివారణకు ఆరోగ్య శిబిరం నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

పారిశుద్ధ్య పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు.జడ్పీ సిఈఓ శిరీష, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి వెంకటరమణ, తహసీల్దార్ వెంకన్న, ఎంపిడిఓ ఆంజనేయులు, మెడికల్ అధికారి భవాని, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు, పంచాయతీ కార్యదర్శి భూలక్ష్మితో కలెక్టర్ ఛాంబర్ నుండి మంగళవారం టెలికాన్ఫిరెన్స్ నిర్వహించారు.వైద్య ఆరోగ్య సిబ్బంది, పంచాయతీ రాజ్ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.మోతె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది,పారా మెడికల్ సిబ్బంది విధుల్లో ఉండాలని ఆదేశించారు.వ్యాధుల వ్యాప్తిని అడ్డుకునేందుకు స్వచ్ఛమైన త్రాగు నీటి వినియోగం, పారిశుద్ధ్య నిర్వహణ, వ్యక్తిగత పరిశుభ్రత,ముందస్తు నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.గత గురువారం సిరికొండ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి విరేచనాలతో బాధపడటంను ఆషా కార్యకర్త గుర్తించి మెరుగైన చికిత్స కొరకు పిహెచ్సీ మోతెకు పంపించి చికిత్స అందించటం జరిగిందని తెలిపారు.గత 3 రోజులలో 50 మందికి చికిత్సను అందించటం జరిగినదని, వీరంతా మిరప తోటలో పనికి వెళ్ళి అక్కడ కలుషితమైన నీటిని త్రాగుట వలన అస్వస్థతకు గురవటం గుర్తించామని, నీటి నమూనాలను పరీక్షల కొరకు పంపించటం జరిగిందని అధికారులు కలెక్టర్ కి వివరించారు.అధికారులు, గ్రామస్తులు సమన్వయం చేసుకుంటూ అస్వస్థకు గురైన ప్రజలు త్వరగా కోలుకునేలా చూడాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# టపాసుల రా మెటీరియల్ తయారీ పరిశ్రమలో అగ్నిప్రమాదం

## ఎగిసి పడిన మంటలు.. భయాందోళనలో కాలనీవాసులు





మిర్యాలగూడ, జనవరి 27,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ పట్టణంలోని బాపూజీ నగర్ లో ఉన్న దీపావళి టపాకాయలకు రా మెటీరియల్ అందించే పరిశ్రమలో మంగళవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది.గోపి అనే వ్యాపారికి చెందిన పరిశ్రమలో కొన్నేళ్లుగా దీపావళి టపాకాయల తయారీకి వాడే పేపర్ రోల్స్ ను తయారు చేస్తున్నారు.కార్మికులు రోల్స్ తయారు చేస్తుండగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ప్రమాదం జరిగి, ఒక్కసారి గా మంటలు ఎగిసిపడటంతో కార్మికులు బయటికి వెళ్లిపోయారు. అగ్నికీలలు వేగంగా వ్యాప్తి చెందడంతో పరిశ్రమ కోసం ఏర్పాటుచేసిన గోడౌన్, యంత్రాలు, ముడి సరుకు పూర్తిగా దగ్ధం మైపోయ్యాయి. స్థానికులు సమాచారం అందించడంతో అగ్నిమాపక సిబ్బంది చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఇలాంటి ప్రాణహాని లేకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. జనావాసాల నడుమ టపాకులకు సంబంధించిన తయారీ పరిశ్రమ ఎలా పెడతారు అంటూ కాలనీవాసులు మండిపడ్డారు. మిర్యాలగూడ ఫైర్ ఆఫీసర్ యాదగిరి మాట్లాడుతూ టపాసుల తయారు చేయటానికి తమ శాఖ నుండి ఎలాంటి అనుమతి తీసుకోలేదని తెలిపారు. ఈ ప్రమాదంపై పూర్తి విచారణ చేపట్టి చర్యలు చేపడతామన్నారు.

# స్థానిక సంస్థల్లో పద్మశాలీలకు ప్రాతినిధ్యం కల్పించాలి..పోచం కన్నయ్య

### తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం చేనేత విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు

**మోత్కూర్ జనవరి 27 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ స్థానిక సంస్థల ఎన్నికల్లో పద్మశాలీలు తప్పనిసరిగా ప్రజాప్రతినిధులుగా ప్రాతినిధ్యం వహించాలని తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం చేనేత విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోచం కన్నయ్య అన్నారు. మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని నియోస్పోర్ట్స్ క్లబ్?లో పోచం కన్నయ్య అధ్యక్షతన పద్మశాలి కులస్తుల సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో పద్మశాలీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజాప్రతినిధులుగా పోటీ చేయాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీలకు చెందిన పద్మశాలి నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు, చేనేత కార్మికులు మాట్లాడుతూ--- శాసనసభలతో పాటు స్థానిక సంస్థల్లో కూడా పద్మశాలీలకు ప్రాతినిధ్యం తప్పనిసరి అని అన్నారు. పద్మశాలీల సమస్యలు, చేనేత కార్మికుల సమస్యలను సభల్లో ప్రస్తావించి వాటిని అమలు చేయించుకోవాలంటే మన సమాజానికి చెందిన ప్రతినిధులు అవసరమని అభిప్రాయపడ్డారు. అలాగే పద్మశాలీలు, చేనేత కార్మికులు తమ సమస్యలను చర్చించుకునేందుకు చేనేత సహకార సంఘ భవనంలో ఒక సమావేశ హాలు కేటాయించాలని ఈ సందర్భంగా చేనేత సహకార సంఘ పాలకవర్గాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



పాసికంటి లక్ష్మీ నరసయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోచం జగన్నాథం, తెలంగాణ కార్మిక సంఘం అధ్యక్షుడు వనం శాంతి కుమార్, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గుండు ప్రసాద్, మోత్కూర్ మండల పట్టణ సంఘం అధ్యక్షులు మహేశ్వర వెంకటేశ్వర్లు, కార్యనిర్వాహక అధ్యక్షులు నల్ల యాదగిరి, మున్సిపాలిటీ అధ్యక్షులు కూరపాటి రాములు, మోత్కూర్ మండల చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు వంగరి రాములు, చేనేత సహకార సంఘం మేనేజర్ వేముల నరసయ్య, ప్రధాన కార్యదర్శి పసునూరి యాదగిరి, జిల్లా రవీందర్, జల్ది సోమయ్య, తాటి లక్ష్మణ్, గుర్రం అంబదాస్, కస్తూరి వీరస్వామి, వంగరి యాదగిరి, పసునూరు చంద్రయ్య, పోచం నరసయ్య, మహేశ్వరం నాగరాజు, పోచం భాస్కర్, పోచం వెంకన్న, గంజి గోవర్ధన్, మసరం కిష్టయ్య తదితర పాల్గొన్నారు.

# సొంతూరిపై మమకారం బడి అభివృద్ధికి సహకారం

**దాత :బొల్లు జలెందర్ రెడ్డి ని సన్మానించిన ఉపాధ్యాయులు**



**నార్కట్ పల్లి, జనవరి 27( ప్రజా జ్యోతి):**

నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలంలోని చౌడంపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి బొల్లు జలంధర్ రెడ్డి అన్న కుమారుడు కీర్తి"శేషులు బొల్లు సతీష్ రెడ్డి జ్ఞాపకార్థంగా ?50,000 వేలు విలువైన 10 బెంచిలు, విద్యార్థులు త్రాగే నీరు వాటర్ ఫిల్టర్ క్యాండిల్ అందజేశారు. ఈసందర్భంగా సందర్భంగా? జలేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పాఠశాలలు దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే దేవాలయాలు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మౌలిక వసతుల కల్పనకు భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి అన్నివేళలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంట స్వాతి వెంకటరెడ్డి, ఉప సర్పంచ్ చెరుకుపల్లి కృష్ణ, ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత రెడ్డి, ఉపాధ్యాయులు వెంకటరమణ భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.

# అనాథల మధ్య పుట్టినరోజు వేడుకలు

### అన్నదానం పుణ్యకార్యం

### ఎర్నేని బాబు

**కోదాడ టౌన్, జనవరి 27 ( ప్రజా జ్యోతి):**

అన్నదానంగొప్పపుణ్యకార్యమని మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని బాబు అన్నారు. మంగళవారం అశోక్ నగర్?లో గల శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల అనాథ






ఆశ్రమంలోఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బరపటి కోటేశ్వరరావు లండన్ లో ఉంటున్న తన మనవడు అజయ్ వర్మ, ఇందు ల కుమారుడు దేవ్ నినాస్ మొదటి పుట్టినరోజును పురస్కరించుకుని అనాథ పిల్లలకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎర్నేని బాబు మాట్లాడుతూ విదేశాల్లో ఉన్నా స్వగ్రామంలోని అనాథలను గుర్తుంచుకుని సేవ చేయడం అభినందనీయమన్నారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇతరులకు స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తీపిరిశెట్టి సుశీల, రాజు,తెప్పని శ్రీనివాస్, పత్తిపాక జనార్ధన్, బుడిగం కిరణ్ కుమార్,గుండేపంగు రమేష్,గంధం పాండు, ప్రకాష్,సురేష్, ఏక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ జిల్లా సదస్సును జయప్రదం చేద్దాం

**ఆలేరు జనవరి 27 (ప్రజా జ్యోతి)**

గత మూడు దశబ్దాలకు పైగా దళితుల అభివృద్ధి కి అహర్నిశలు శ్రమిస్తున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఆదేశానుసరం మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల రహదారి బంగ్లాలో మండల అధ్యక్షులు భైరపాక సురేష్ మాదిగ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి భైరపాక నాగరాజ్ హాజరై మాట్లాడుతూ అనేక సంవత్సరాలనుండి సామాజికంగా, ఆర్థికంగా అణిచివేత కు గురైన మాదిగలను అభివృద్ధి కొరకు ఈ ప్రభుత్వం ౦ఎ కార్పొరేషన్ కు పది వేల కోట్ల రూపాయలు విడుదల చేయాలి దళితులకు మూడు



ఎకరాల భూమి పంపిణీ చేయాలి అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని వెంటనే ప్రారంభించాలని, అలాగే ఫిబ్రవరి 3తేదీన యాదగిరిగుట్ట లో జరిగే జిల్లా సదస్సును మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంగి స్వామి, జిల్లా నాయకులు కందుల స్వామి, కంతి బాలరాజ్, యువసేన జిల్లా నాయకులు ముద్దేపాక కృష్ణ, మండల ఉపాధ్యక్షులు రాంచర్ల సిద్దులు, మండల ప్రధాన కార్యదర్శి దత్తరపు నరేష్, సీనియర్ నాయకులు భాకి శ్రీను,ముద్దేపాక శ్రీను, సంగి మైసయ్య, శ్రీకాంత్, తదితరులు పాల్గున్నారు.

# మోత్కూర్ మున్సిపాలిటీలో సిపిఎం పోటీ

### పోరాట పటిమ కలిగిన కమ్యూనిస్టులనే గెలిపించాలి

### పదవులు ఆభరణం కాదు -- పోరాటానికి ఆయుధం

### ఎండీ జాహంగీర్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, జిల్లా కార్యదర్శి

**మోత్కూర్ జనవరి 27 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీలో సిపిఎం పార్టీ పోటీ చేస్తుందని, నిత్యం ప్రజల్లో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడే పటిమ కలిగిన కమ్యూనిస్టులనే గెలిపించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, జిల్లా కార్యదర్శి ఎండీ జాహంగీర్ ప్రజలకు పిలుపునిచ్చారు. మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని ముఖ్య కార్యకర్తల సమావేశం సీఐటీయూ జిల్లా నాయకులు కూరేళ్ల నర్సింహా అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎండీ జాహంగీర్ మాట్లాడుతూ, నేటి రాజకీయాలు వ్యాపారంగా మారాయని, డబ్బు రాజకీయాలను ప్రజలు తిరస్కరించాలని కోరారు. ప్రజా సమస్యలను పట్టించుకోని నాయకులు ప్రలోభాలతో ఎన్నికల్లో గెలవాలనే ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టాలని ఆయన అన్నారు. పదవులు ఆభరణం కాదని, అవి ప్రజల కోసం పోరాడే ఆయుధాలని స్పష్టం చేశారు. అలాంటి పోరాట పటిమ కలిగిన కమ్యూనిస్టులకే ప్రజలు తమ మద్దతు ఇవ్వాలని కోరారు. మోత్కూర్ మున్సిపాలిటీలో నెలకొన్న అనేక ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్వహించిన ఘన చరిత్ర సిపిఎం పార్టీకే ఉందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతికుమార్, రైతు సంఘం జిల్లా నాయకులు పైళ్ల యాదిరెడ్డి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సురేందర్, పట్టణ కార్యదర్శి రాచకొండ రాములమ్మ, కూరపాటి రాములు, మండల కమిటీ సభ్యులు కురిమేటి యాదయ్య, మెతుకు అంజయ్య, కందుకూరి నర్సింహా తదితరులు పాల్గొన్నారు.



# మోత్కూర్ పెన్షనర్స్ భవనంలో సామూహిక జన్మదిన వేడుకలు

**మోత్కూర్ జనవరి 27 (ప్రజాజ్యోతి)**




యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మోత్కూర్ యూనిట్ ఆధ్వర్యంలో మోత్కూర్ పెన్షనర్స్ భవనంలో జనవరి నెలలో జన్మదినం జరుపుకునే పెన్షనర్లకు సామూహికంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. సంఘం తరఫున తొలిసారిగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించి కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు జరిపారు. ఈ సామూహిక జన్మదిన వేడుకలకు సంఘం తరపున ఆహ్వానించబడిన సీనియర్ పెన్షనర్లు శ్రీ కల్వల ప్రకాష్ రాయుడు, శ్రీ సూదగాని ఆగయ్య, శ్రీమతి శాలిబి, శ్రీ నిలిగొండ బిక్షపతి, శ్రీమతి రేఖల మీనాక్షి, శ్రీమతి బీసు సువర్ణ, శ్రీమతి సంగిరెడ్డి లక్ష్మి, శ్రీ బైరెడ్డి రామ్ రెడ్డి, శ్రీ మొగుళ్లపల్లి సోమయ్య, శ్రీమతి ఆకోజు సుజాత, శ్రీ వారాల యాదగిరి హాజరై సంఘం నిర్వహించిన చిరు సత్కారాన్ని స్వీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో యూనిట్ అధ్యక్షులు బి. యాదిరెడ్డి, కార్యదర్శి ఏ. వల్లభాయి, కోశాధికారి వి. యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షులు ఏ. అవిలిమల్లు, జిల్లా కార్యదర్శి ఎం. అంజయ్య, ఉపాధ్యక్షులు టి. మనోరాచారి, యాదగిరి లక్ష్మి, ఆర్గనైజింగ్ కార్యదర్శి బి. రామ్ రెడ్డి, ప్రచార కార్యదర్శి బి. వెంకటేశ్వర్లు, జిల్లా ప్రతినిధులు ఎస్. భాస్కరాచారి, ఏ. సత్యనారాయణతో పాటు వివిధ మండలాల నుండి వచ్చిన సంఘ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ, పెన్షనర్ల మధ్య స్నేహబంధాన్ని మరింత బలపరిచేలా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.

# వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక



**ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని ఒకటో వార్డులో కొలనుపాక రోడ్డుకు చెందిన కొంచెం ఆంజనేయులు తో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు వివిధ రాజకీయ పార్టీలను వీడి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం చేరిన వారు మాట్లాడుతూ రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో మొదటి వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి చింతల పాని సునీత శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు తాము అంకితభావంతో కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్, కృష్ణ ,పాషా, సిద్దు ,రాకేష్ ,అజయ్, యాదగిరి ,రాకేష్ ,చింటూ, శివ, మధు ,భాను, రాకేష్ ,తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధాలు, ఆవేశం ఆపుకో... వ్యక్తిగత దాడులు చేస్తే ఊరుకునేది లేదు




**అబద్ధాల రాజకీయాలు ఆపు... లేదంటే ఇంటి ముట్టడే**

**స్కాముల చరిత్ర మరిచి నీతులు చెబుతున్నావా**

**బొల్లం మల్లయ్యకు కోదాడ మహిళా కాంగ్రెస్ స్ట్రాంగ్ వార్నింగ్**

**కోదాడ టౌన్, జనవరి 27 (ప్రజా జ్యోతి):**

మున్సిపల్ ఎన్నికల్లో లబ్ధి పొందాలనే నీచ రాజకీయాల కోసం కోదాడ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే పద్మావతిపై వ్యక్తిగత విమర్శలకు దిగితే సహించేది లేదని కోదాడ మహిళా కాంగ్రెస్ నాయకులు బొల్లం మల్లయ్య యాదవ్?కు తీవ్ర హెచ్చరిక జారీ చేశారు.మంగళవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్?పర్సన్ సామినేని ప్రమీల, మాజీ సర్పంచ్ ఎర్నేని కుసుమ బాబు మాట్లాడుతూ బొల్లం మల్లయ్య రాజకీయ జీవితాన్ని ఏకిపారేశారు.నువ్వు ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో చేసిన స్కాములు, అక్రమ దందాలు కోదాడ ప్రజలందరికీ తెలుసు. దొంగే దొంగ అన్నట్లు నేడు నువ్వే నీతులు చెబుతున్నావు" అని మండిపడ్డారు.కర్ల రాజేష్ కుటుంబానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులు అండగా నిలిచారని, దీనిపై కావాలనే తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజల్లో అపోహలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నావని ఆరోపించారు.అబద్ధాల రాజకీయాలు ఆపుకో. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు" అని హెచ్చరించారు.గతంలో నువ్వు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో పార్టీ ఫ్లెక్సీ బిగించే క్రమంలో విద్యుత్ ఘాతంతో మృతి చెందిన కందుకూరి సునీల్ కుటుంబానికి ఏం న్యాయం చేశావని ప్రశ్నించారు.అప్పుడు లేని దళిత ప్రేమ ఇప్పుడు ఎన్నికల వేళ ఎందుకు గుర్తుకొచ్చింది?" అని నిలదీశారు.అదే విధంగా సీఐలు, ఎస్ఐలను నీ అక్రమ వ్యాపారాలకు అడ్డు రాకుండా బెదిరించిన చరిత్ర మరిచిపోయావా అని ప్రశ్నించారు.మట్టి, ఇసుక, గంజాయి దందాల్లో ఆరితేరిన నువ్వు నేడు మొసలి కన్నీళ్లు కార్చడం ప్రజలు నమ్మరు" అని తీవ్రంగా విమర్శించారు. ఇకనైనా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని, లేదంటే ఇంటిని ముట్టడించి తగిన గుణపాఠం చెబుతామని మహిళా కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు.వ్యక్తిగత విమర్శలు చేస్తే కాంగ్రెస్ మహిళల సహనం హద్దులు దాటుతుంది" అని స్పష్టమైన సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమం మాతంగి శైలజ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో దేవరపల్లి మల్లేశ్వరి నాగిరెడ్డి, గోపిరెడ్డి స్వాతి, గుండు అనురాధ మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు కొల్లా లక్ష్మీ ప్రసన్న కోటిరెడ్డి, తిపిరిశెట్టి సుశీల రాజు, కర్రి శివ సుబ్బారావు, పద్మ నాగిరెడ్డి జయమ్మ, నెమ్మది దేవమని,విజయలక్ష్మి పాల్గొన్నారు.

# చెర్వుగట్టు ఆదాయం ఘనం! అభివృద్ధి శూన్యం!!

నార్కట్ పల్లి, జనవరి 27 ( ప్రజా జ్యోతి ): మండల పరిధిలోని చెరువుగట్టు గ్రామంలో ఉన్నటువంటి తెలంగాణలోనే రెండవ అతిపెద్ద శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న భక్తుల కోరికలను తీరుస్తున్న శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈనెల 23 నుండి 30 వ తారీకు వరకు నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగ సోమవారం తెల్లవారుజామున జరిగినది. ఈ కళ్యాణ మహోత్సవ సందర్భంగా చెర్వుగట్టు గుట్ట పైన స్వామి వారి ప్రసాద విక్రయంల ద్వారా రూ.12,27,920, ప్రత్యేక దర్శనం ద్వారా రూ.2,35,200, కళ్యాణ టికెట్ల ద్వారా రూ.1,95,000 , మరియు ఇతర ఆర్జిత సేవల ద్వారా రూ.33,500 లు అన్ని విభాగాల నుండి మొత్తం రూ. 16,91,620 ఆదాయం వచ్చిందని ఇట్టి ఆదాయం ఇట్టి ఆదాయం గత సంవత్సరము శ్రీ పార్వతి జడ రామేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవములతో పోల్చి చూడగా ప్రస్తుత సంవత్సర ఆదాయం అధికంగా ఉందని దేవస్థానం కార్య నిర్వహణ అధికారి సాల్వాది మోహన్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఇంత ఆదాయం వస్తున్న కళ్యాణం రోజున భక్తులకు సరైన మౌలిక సదుపాయాలు మరి ముఖ్యంగా మహిళలకు చిన్నపిల్లలకు మరుగుదొడ్లు, త్రాగునీరు కల్యాణ కట్ట దగ్గర ఉన్న భక్తులకు సరైన సౌకర్యాలు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని భక్తజనం ఆరోపిస్తున్నారు. రవాణా సౌకర్యం సరైన సౌకర్యం కల్పించకపోవడంతో భక్తులు నరకయాతన అనుభవిస్తూ కళ్యాణం కి చేరుకున్నారు.



# అగ్నిమాపక బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**నాంపల్లి, జనవరి,27(ప్రజా జ్యోతి):**

మండలంలోని నేరళ్లపల్లిలో ఈనెల 21న విద్యుధ్ఘాతంతో పూరి గుడిసె పూర్తిగా దగ్ధమై, నిరాశ్రయులైన పొగాకు నగేష్ కుటుంబానికి మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి రూ. 1లక్ష 50 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గుమ్మడపు నరసింహారావు,గ్రామ సర్పంచ్ సాగర్ల యాదయ్య, ఉప సర్పంచ్ దాసరి వెంకన్న, బి ఆర్ ఎస్ నాయకులు వీరమళ్ళ బిక్షం, కర్నాటి లింగస్వామి, వార్డుమెంబర్లు ఎరుకలి సత్యనారాయణ, కమళ్ళ మహేష్, ఇంకా ఉడత శంకరయ్య, మురళి,వంగూరి నగేష్, బచ్చనబోయిన వెంకన్న, పొగాకు సైదయ్య, నాగరాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడు మృతి

**సుద్దాల గ్రామంలో విషాదఛాయలు**

**గుండాల, జనవరి 27 (ప్రజా జ్యోతి):**

గుండాల మండలంలోని సుద్దాల గ్రామంలో మంగళవారం ఉదయం హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు యామగాని బక్కయ్య గౌడ్ వయస్సు(50) వృత్తిలో భాగంగా తాటిచెట్టు ఎక్కి కల్లు తీస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి చెట్టుపై నుంచి కిందపడిపోయాడు.



ప్రమాదంలో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి.సమాచారం అందుకున్న వెంటనే 108 అత్యవసర వైద్య సేవల సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని ప్రథమ చికిత్స అందించారు.అనంతరం మెరుగైన వైద్యం కోసం జనగామ ఏరియా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో ఆయన మృతి చెందారు.మృతుడికి భార్యతో పాటు ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు.కుటుంబానికి ఏకైక ఆధారమైన బక్కయ్య గౌడ్ మృతి చెందడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.ఈ సంఘటనతో సుద్దాల గ్రామం శోకసముద్రంలో మునిగిపోయింది.

## కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానించిన సర్పంచ్ జయసుధ




**నార్కట్ పల్లి, జనవరి 27( ప్రజా జ్యోతి):**

నార్కట్ పల్లి మండలం గోపలాయపల్లి గుట్టపైఉన్న శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో ఫిబ్రవరి ఒకటో తారీకు ఉదయం 10 గంటలకు కళ్యాణ మహోత్సవానికి రావలసిందిగా నకిరేకల్ నియోజకవర్గఎమ్మెల్యే వేముల వీరేశం ను గోపలాయపల్లి సర్పంచ్ జయసుధ ముత్యాలు కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో గోసుల యాదయ్య, మచ్చ లింగస్వామి,గాలి నరేంద్ర,అలీ నరసింహ, పాల్గొన్నారు.

# చింతలపాలెం మండలంలో సీఎం కప్ క్రీడల సెలక్షన్స్

చింతలపాలెం, జనవరి 27 (ప్రజా జ్యోతి) చింతలపాలెం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ 2025 – 26 క్రీడా పోటీలకు సంబంధించి మండల స్థాయి సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు సీఎం కప్ 2025 – 26 చింతలపాలెం మండల కన్వీనర్, మండల ఎంపీడీవో వి వి రామచంద్ర రావు, సీఎం కప్ సభ్యుడు, మండల విద్యాధికారి నారపరాజు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 29న మండల స్థాయి కబడ్డీ, వాలీబాల్, ఫుట్?బాల్ క్రీడల సెలక్షన్స్. అలాగే 31న ఖో–ఖో, యోగ, అథ్లెటిక్స్ క్రీడల సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఎంపికైన క్రీడాకారులు హుజూర్నగర్ నియోజకవర్గ స్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందని తెలిపారు. గ్రామ పంచాయతీ స్థాయిలో సీఎం కప్ 2025 – 26 వెబ్?సైట్?లో రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడాకారులకే ఈ సెలక్షన్స్?లో పాల్గొనే అర్హత ఉంటుందని అన్నారు.

# మద్యపాన నిషేధానికి గ్రామ ప్రజల తీర్మానం

**వలిగొండ జనవరి 26 (ప్రజాజ్యోతి ప్రతినిధి):**

మండల పరిధిలోని ముద్దాపురం గ్రామంలో నేటి నుండి బెల్టు షాపుల ద్వారా హోటళ్ల ద్వారా గ్రామంలో మద్యం విక్రయించకూడదని 26 జనవరి గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామ సర్పంచ్,పాలకవర్గం,గ్రామ ప్రజలు,మహిళా సంఘాలు,యువజన సంఘాలు గ్రామంలో సంపూర్ణ మద్యపానానికి తీర్మానం చేశారు.ఈ సందర్భంగా గ్రామంలో మద్యం విక్రయం చేస్తే గ్రామ ప్రజల తీర్మానం ప్రకారం 50 వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు.గ్రామంలో మద్యపానం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రమాదాల బారిన పడి తనువులు చాలిస్తున్నారని గ్రామంలో సంపూర్ణ మద్యపాన నిషేధానికై తీర్మానం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సామ సరస్వతి



రాంరెడ్డి,ఉపసర్పంచ్ బడక శ్రీనివాస్ వార్డు సభ్యులు గూడూరు సుగుణమ్మ,సామ రాజేందర్ రెడ్డి,సామల చైతన్య,బత్తుల భిక్షం వాకిటి కొండల్ రెడ్డి,జక్క వెంకట్ రెడ్డి,సామ రాంరెడ్డి,గుర్రం కిష్టారెడ్డి,యం నవీన్,సునీత,పద్మ,బ ౹చ్చమ్మ, పూలమ్మ,ఎస్ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వన నర్సరీ పనులు ప్రారంభించి, మధ్యాహ్న భోజన ఏర్పాట్లు పరిశీలించిన సర్పంచ్ ప్రమీల శ్రీనివాస్

**మునగాల, జనవరి 27 (ప్రజా జ్యోతి):**

మునగాల మండల కేంద్రంలో వన నర్సరీ పనుల ప్రారంభ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ నల్లపాటి



ప్రమీల శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె



మాట్లాడుతూ గ్రామంలో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, వన నర్సరీల ద్వారా మొక్కల పెంపకం చేసి పచ్చదనాన్ని పెంచాలని ప్రజలకు సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, బాలికల కళాశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం ఏర్పాట్లను సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ , ఉప సర్పంచ్ కాసర్ల వెంకట్ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి భోజన నాణ్యత, ఇతర సదుపాయాలపై సమస్యలను తెలుసుకున్నారు. అదేవిధంగా డ్రాయింగ్?లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని సర్పంచ్ ప్రమీల శ్రీనివాస్ అభినందించి, విద్యార్థులు చదువుతో పాటు కళల్లోనూ రాణించాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాసర్ల వెంకట్, ఫీల్డ్ అసిస్టెంట్లు కృష్ణవేణి, ఓరుగంటి రవి, పాఠశాల సిబ్బంది,ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# గుడిబండలో మొక్కల పెంపకానికి శ్రీకారం..

**కోదాడ రూరల్. జనవరి 27(ప్రజా జ్యోతి)**

పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ఉపాధి హామీ పథకం ద్వారా గుడిబండ గ్రామంలో నర్సరీ పనులను మంగళవారం ఘనంగా ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, నర్సరీలో మొక్కల పెంపకం పనులను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామాన్ని పచ్చదనంతో నింపేందుకు నర్సరీల నిర్వహణ ఎంతో కీలకమని, ఉపాధి హామీ కూలీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



మొక్కలను నాటడమే కాకుండా, వాటిని సంరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ గారితో పాటు ఫీల్డ్ అసిస్టెంట్ భిక్షం, సీఎం శీను, గ్రామ ప్రముఖులు మాదాసి నాగరాజు, దారా ప్రేమ్చంద్, పులి ఇస్సాకు, కలకొండ కరుణాకర్ మరియు పెద్ద సంఖ్యలో ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు. అధికారుల సమక్షంలో కూలీలకు పనుల కేటాయింపు మరియు మొక్కల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

# అంగన్వాడీ కేంద్రానికి కుర్చీల విరాళం

భూదాన్ పోచంపల్లి, జనవరి 27 (ప్రజాజ్యోతి):

పట్టణంలోని మహమ్మాయినగర్ కాలనీ అంగన్వాడీ కేంద్రానికి కాంగ్రెస్ నాయకులు బాత్క శంకర్ యాదవ్ 16 కుర్చీలను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పిల్లలు, వారి తల్లిదండ్రులు, కాలనీవాసులు పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు. పిల్లల విద్యా వసతుల మెరుగుదలకు ఈ సహకారం ఉపయోగపడుతుందని తెలిపారు. అంగన్వాడీ టీచర్ పారిజాత, ఆయా సత్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# యూత్ ఫర్ సోషల్ చేంజ్ స్వచ్ఛంద సంస్థ ప్రారంభం

## యువకులను డైనమిక్ గా తీర్చి దిద్దడమే సంస్థ ఉద్దేశం

## ప్రముఖ సీనియర్ న్యాయవాది సామ రాజేందర్ రెడ్డి

**భువనగిరి,జనవరి 27 (ప్రజాజ్యోతి)**



సామాజిక కార్యకర్త,ప్రముఖ న్యాయవాది సామ రాజేందర్ రెడ్డి నేతృత్వంలో,యూత్ ఫర్ సోషల్ చేంజ్ (యువ శక్తితో సామాజిక మార్పు)అనే స్వచంద సేవా,సంస్థ యాదాద్రి,భువనగిరి జిల్లా కేంద్రంగా ఆవిర్భావం.ఈ సందర్భంగా ప్రముఖ న్యాయ వాది మాట్లాడుతూ యువ శక్తిని,సామాజిక అభివృద్ధికి ముడిపెట్టి, స్వచ్ఛంద సేవలు, సామాజిక కార్యక్రమాలు మరియు ప్రజాప్రయోజన చర్యల్లో చురుకుగా పాల్గొనేటట్లు ప్రోత్సహించి బాధ్యతాయుతమైన, చైతన్యవంతమైన సమాజాన్ని నిర్మించడమే తుదిలక్ష్యంగా. యువత దేశానికి వెన్నెముక.మన సమాజంలో యువత పెద్ద సంఖ్యలో ఉన్నప్పటికీ, వారికి సరైన మార్గదర్శనం ,నైపుణ్యాలు మరియు మానవ హక్కులపై అవగాహన లోపించడమే ప్రధాన సమస్యగా ఉంది.యువతలో తక్కువ ఆత్మవిశ్వాసం, నిర్ణయాత్మకత లోపం,సామాజిక సమస్యలపై నిర్లక్ష్యం,వంటి కారణాల వల్ల వారు తమ సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగించుకోలేకపోతున్నారు. యువ శక్తిని,సరైన దిశలో మలిచినప్పుడు సమాజంలో సానుకూల మార్పు సాధ్యమవుతుంది.“యూత్ ఫర్ సోషల్ చేంజ్ (యువ శక్తితో సామాజిక మార్పు) సంస్థ యొక్క ప్రధాన ఆలోచన యువతను శక్తివంతం చేసి,సామాజిక బాధ్యత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దడమే. సంస్థ యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం,వారి నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ,విమర్శాత్మక ఆలోచనా శక్తిని పెంచడం ద్వారా సామాజిక సమస్యలకు పరిష్కార మార్గాలను సృష్టించేందుకు కృషి చేస్తుంది.యువత తమ ఆలోచనలు, కార్యక్రమాల ద్వారా సమాజంలో మార్పును తీసుకురావాలనే దిశగా ప్రోత్సహించబడు తుంది. మానవ హక్కుల పరంగా యువతకు తమ హక్కులపై అవగాహన కల్పించడం మాత్రమే కాకుండా, ఇతరుల హక్కులను రక్షించాల్సిన బాధ్యతను కూడా తెలియజేయడం సంస్థ ముఖ్య లక్ష్యం.సమానత్వం, సామాజిక సమావేశం,విద్య, వైద్యం,రాజకీయం, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాలలో యువత చురుకైన పాత్ర పోషించేలా కార్యక్రమాలు ఉంటాయి. యువ శక్తిని సామాజిక అభివృద్ధికి ముడిపెట్టి,స్వచ్ఛంద సేవలు, సామాజిక కార్యక్రమాలు మరియు ప్రజాప్రయోజన చర్యల్లో చురుకుగా పాల్గొనేటట్లు ప్రోత్సహించి బాధ్యతాయు తమైన, చైతన్యవంతమైన సమాజాన్ని నిర్మించడమే సంస్థ తుదిలక్ష్యం. యూత్ ఫర్ సోషల్ చేంజ్ (యువ శక్తితో సామాజిక మార్పు) స్వచ్ఛంద సేవా సంస్థ కార్యక్రమ్మాల్లో భాగంగా జనవరి 26న 77వ గణతంత్ర దినోత్సవశీ పురస్కరించుకొని భువనగిరి,పట్టణంలోని అర్బన్ కాలనీలోలోని 15 మరియు 16 వార్డులోగల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలలో పలకలు మరియు స్టేషనరీ,వస్తువుల పంపిణీ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో మాతంగి ఆనంద్ సదా,పల్లపు వెంకట్,దండు గణేష్, సంబోజు మనికంట చంద్రకుమార్, ఎశాల శివ కుమార్ రామగిరి సాయి,పల్లెపాటి నితిన్ అంజి, పవన్, బొజ్జ సందీప్,అరుణ్, నీలా ఉదయ కిరణ్,చరణ్ మంగళపల్లి సాయి,యశు పాల్గొన్నారు.




# ఎస్సీ--ఎస్టీ అధికారిపై బీఆర్ఎస్ సభలో బహిరంగ దాడి

## బొల్లం మల్లయ్య యాదవ్ బాధ్యత వహించాలి

## లంబాడ సంఘాల ఫైర్ వార్నింగ్

**కోదాడ టౌన్, జనవరి 27 ( ప్రజా జ్యోతి):**

బీఆర్ఎస్ నాయకుల అహంకారం హద్దులు దాటిందని లంబాడ సంఘాల నాయకులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. జనవరి 24న కోదాడలో నిర్వహించిన బీఆర్?ఎస్ బహిరంగ సభలో కోదాడ పట్టణ సిఐ శివశంకర్ నాయక్ ని గుడుంబా శంకర్ అనే అసభ్యకరమైన, బెదిరింపు స్వభావం కలిగిన పదజాలంతో బహిరంగంగా దూషించడం ప్రజాస్వామ్య వ్యవస్థపై జరిగిన ప్రత్యక్ష దాడిగా అభివర్ణించారు.నిన్ను బట్టలిప్పి కొడతా.. ఏం చేసుకుంటావురా” అంటూ ఒక ఎస్సీ--ఎస్టీ అధికారిని లక్ష్యంగా చేసుకుని మాట్లాడటం కేవలం వ్యక్తిగత దూషణ కాదని, ఇది మొత్తం ఎస్సీ--ఎస్టీ సమాజాన్ని అవమానించే చర్య అని వారు స్పష్టం చేశారు.అధికారుల గౌరవాన్ని కాలరాసే ఈ తరహా వ్యాఖ్యలు సమాజంలో తీవ్రమైన ఉద్రిక్తతలకు దారి తీస్తాయని హెచ్చరించారు.ఈ ఘటనపై మంగళవారం (జనవరి 27) లంబాడ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్పై కేంద్ర ఎస్సీ--ఎస్టీ కమిషన్ సభ్యుడు డాక్టర్ హుస్సేన్ నాయక్, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ--ఎస్టీ కమిషనర్ బక్కి వెంకటయ్యలను కలిసి ఘాటైన వినతిపత్రం సమర్పించారు. బీఆర్?ఎస్ సభ వేదికగా జరిగిన ఈ అవమానకర వ్యాఖ్యలపై తక్షణమే కేసులు నమోదు చేసి, బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా లంబాడ హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి భూక్య కొట్యానాయక్ మాట్లాడుతూ, అధికారులపై బహిరంగంగా బెదిరింపులకు పాల్పడే రాజకీయ సంస్కృతి రాష్ట్రంలో పెరుగుతుండటంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్సీ--ఎస్టీ ఉద్యోగులపై ఈ తరహా మాటలు మాట్లాడితే లంబాడ సమాజం మౌనంగా ఉండదని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఘాటుగా హెచ్చరించారు. ఎల్హెచ్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బర్మవత్ రాజు నాయక్, మాజీ



ఉద్యోగ సంఘాల నియోజకవర్గ అధ్యక్షులు ధారావత్ హాజీ నాయక్, మాజీ కౌన్సిలర్ ధరావత్ స్వామినాయక్, భూక్య సైదా నాయక్, భూక్య రవి నాయక్ తదితరులు పాల్గొని బీఆర్?ఎస్ నాయకత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# గట్లమల్లేపల్లిలో వందల ఏండ్ల క్రితం నిర్మించిన పురాతన బురుజు

నాంపల్లి,జనవరి,27(ప్రజా జ్యోతి):మండలంలోని గట్లమల్లేపల్లి గ్రామంలో వందల ఏండ్ల క్రితం నిర్మించిన పురాతన బురుజు యిది.ఇది ఒక అంతస్తు మేర బలమైన రాతి కట్టడం ఆపై రెండు అంతస్తులు మట్టితో నిర్మించబడింది. గ్రామ చరిత్రకు ఆనవాళ్లుగా నిలిచి ఉంది. స్వాతంత్ర్యం రాకముందు తమ గ్రామాన్ని కాపాడుకునేందుకు గ్రామస్తులు శ్రమకోర్చి బురుజును నిర్మించుకున్నారని చెపుతున్నారు .గ్రామంలోకి అక్రమ చొర బాటుదారులు రాకుండా రాత్రివేళల్లో కాపలా ఉండేందుకు బురుజులను వినియోగించుకొని నిఘా పెట్టేవారట..తుపాకులు, తదితర ఆయుధాలు ధరించి కాపలా కాసేవారని కూడా చెబుతున్నారు. ఇతరులు ఎవరైనా గ్రామంలోకి అక్రమంగా వస్తున్నట్లు తెలిస్తే వెంటనే ప్రజలకు సమాచారం అందించేవారు. దాడులు చేసేందుకు వచ్చినా లేక దొంగతనానికి వచ్చినా కూడా వారికి ఇట్టే తెలిసిపోయేదట. దీంతో వారు చాకచక్యంతో సమస్యనుపరిష్కరించేవారట.వారిని పట్టుకొని కఠినంగా శిక్షించేవారట. ప్రజలు బయటకు వెళ్లాలన్నా, బయటి వారు లోపలికి రావాలన్నా బురుజు వద్ద ఉండే కాపలాదారులకు ముందస్తు సమాచారం అందించాలి. వారి నిర్ణయంతోనే అంతా జరిగేదని పెద్దలు చెప్పగా విన్నామని సీనియర్ సిటిజన్లు అంటున్నారు.ఈ గ్రామము నైజాం పాలనలో రెవెన్యూ హల్కాగా ఉండి 1985 లో మండల వ్యవస్థ ఏర్పాటు జరిగే వరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ సర్కిల్ గా కొనసాగిందని తెలిపారు. కాలక్రమేణా పాత కట్టడాలు దెబ్బతిని శిథిలావస్థకు చేరుతున్న విధంగానే గ్రామంలో ఉన్న పురాతన బురుజు కూడా పడిపోవడం మొదలైందని చెప్పారు. పూర్తిగా తొలగించకుంటే ప్రమాదం సంభవించే పరిస్థితి ఉందని తొలగిస్తే ఏమౌతుందో అనే సెంటిమెంట్ ప్రస్తుతం తరం ప్రజల్లో నెలకొని ఉంది.



# యువ సర్పంచ్ గర్దాసు విక్రమ్ కు సన్మానం

## భారత రాజ్యాంగ పుస్తకం బహుకరణ

**రామన్నపేట,జనవరి 27 (ప్రజా జ్యోతి)**

ఇటీవల పంచాయతీ ఎన్నికలలో మండలంలోని ఇంద్రపాల నగర గ్రామ సర్పంచ్ గా యువ నాయకుడు గర్దాసు విక్రమ్ భారీ మెజార్టీతో ఎన్నికయ్యారు. వారికి వెల్లంకి గ్రామ సర్పంచ్ ఈడెం రాధా శ్రీనివాస్ వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు అనంతరం తను ప్రచురించిన భారత రాజ్యాంగం పుస్తకాన్ని బహుకరించారు. వీరి వెంట యువ నాయకులు సింగన బోయిన గణేష్, మరియు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



# సమస్యలకు నెలవుగా మున్సిపాలిటీ

-మున్సిపల్ అధికారులకు వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు

-బీజేపి పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్



**హుజూర్ నగర్, జనవరి 27 (ప్రజా జ్యోతి):**

హుజూర్ నగర్ మున్సిపాలిటీ సమస్యలకు నిలవగా మారిందని భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని వార్డులలో నెలకొన్న పలు రకాల సమస్యలను పరిష్కరించాలని సీనియర్ అసిస్టెంట్ రంగారావు, శానిటరి ఇన్స్పెక్టర్ మేరిగ అశోక్ లకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ సమస్యలకు నెలవుగా మారిందని, స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వంలో మంత్రిగా ఉంటు మునిసిపాలిటీ పరిధిలోని చిన్న చిన్న సమస్యలను కూడా పరిష్కరించలేని స్థితిలో మున్సిపాలిటీ అధికారులు ఉన్నారన్నారు. మున్సిపాలిటీ పరిధిలో సరైనటువంటి త్రాగునీరు సరఫరా లేక వచ్చే కొద్దిపాటి నీరు కూడా కలుషితమైనటువంటి నీరు, వీటితోపాటు వార్డులలో ఉన్నటువంటి అన్ని రోడ్లు కూడా చెత్తాచెదారులతో పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతూ ఉన్నాయని అధికారులు వెంటనే సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చింతలపూడి ఉమామహేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు, ఎన్నికల కన్వీనర్ ఆకుల భిక్షమయ్య, కో కన్వీనర్ చిత్తలూరి సోమయ్య, జిల్లా నాయకులు మేళ్లచెరువు లక్ష్మణ్, కంటు నాగరాజు, బలవంత్ సింగ్, పోతురాజు విజయ్, పులి నరసింహారావు, ములకలపల్లి ఉపేందర్, రఘువీర్, హరీష్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# కనుముక్కల బ్రహ్మోత్సవాలకు కేటీఆర్‌కు ఘన ఆహ్వానం

**భూదాన్ పోచంపల్లి, జనవరి 27 (ప్రజాజ్యోతి):**

భూదాన్ పోచంపల్లి మండలం కనుముక్కల గ్రామంలోని శ్రీశ్రీశ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఫిబ్రవరి 22 నుంచి 27 వరకు జరగనున్న 23వ బ్రహ్మోత్సవాలకు బీఆర్?ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్?ను ఆలయ చైర్మన్, మాజీ జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి మంగళవారం ఘనంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పడమటి మహిపాల్ రెడ్డి, నూకల దేవి, లింగస్వామి యాదవ్, కోట అజిత్ రెడ్డి పాల్గొన్నారు.



# దివ్యాంగుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

## దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు, హెల్మెట్లు పంపిణీ

**మిర్యాలగూడ, జనవరి 27,( ప్రజాజ్యోతి ):**

దివ్యాంగుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుంది అన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్). మంగళవారం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి దివ్యాంగులకు సహాయ ఉపకర



ణాలు అందజేశారు. రాష్ట్ర దివ్యాంగుల, వయోవృద్ధుల సాధికారక శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా దివ్యాంగులకు బ్యాటరీ తో నడిచే వీల్ చైర్లు, ఎలక్ట్రికల్ మోటార్, త్రీ వీలర్స్ బైక్స్ లను అందజేశారు.




అనంతరం బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన రెండు సంవత్సరాల ప్రజాపాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలను అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుందన్నారు. ఇచ్చిన హామీలనే కాకుండా, ప్రజల సంక్షేమం కోసం వినూత్న పథకాలను అమలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం దూసుకుపోతుందన్నారు. నియోజకవర్గంలో ఉన్న దివ్యాంగులకు ఎల్లప్పుడూ ఇంటి పెద్దన్న గా అండగా ఉంటూ, సంక్షేమమే ధ్యేయం గా పనిచేస్తామని ఎమ్మెల్యే బిఎల్ఆర్ అన్నారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ రేఖల మమత, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాయం ఉపేందర్ రెడ్డి, మెహబూబ్ అలీ, పోలగాని వెంకటేష్ గౌడ్, శాగం జలంధర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను ఎగర వెయాలి

- టికెట్లు రాని వాళ్లకు తగిన న్యాయం చేస్తాం

- అన్ని వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

**హాలియా,జనవరి27(ప్రజా జ్యోతి)**

మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ అన్నారు. సోమవారం హాలియా పట్టణంలోని లక్ష్మీ నరసింహ గార్డెన్స్ లో మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన మున్సిపల్ సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాలియా,నందికొండ మున్సిపాలిటీలలో గల 24 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు.బీఆర్ఎస్ పార్టీ దశాబ్ద కాలం పాటు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని అప్పుల కుప్పలుగా మార్చారని వడ్డీలు కట్టడానికి కోట్ల రూపాయలు పోతున్నాయని ఆయన దుయ్యబట్టారు.కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తున్నామని తెలిపారు.విద్యారంగంలో పెను మార్పులు చేయడం కోసం సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజాపాలన అని గుర్తుంచుకోవాలని,అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా పనిచేసి రెండు మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేయాలని పిలుపునిచ్చారు.ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తామని తెలిపారు.మున్సిపాలిటీలో కేవలం 12 వార్డులు ఉన్నప్పటికీ ఆశావాహులు అధికంగా ఉండటంతో సర్వే ప్రకారం గెలిచే అభ్యర్థులకు టిక్కెట్లు అందజేస్తామని చెప్పారు.టికెట్ దక్కని వారు నిరుత్సాహపడకుండా పార్టీ అభ్యర్థులు గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. అంతకుముందు 12 మంది దివ్యాంగులకు ట్రై సైకిళ్లు స్కూటీలు అందజేశారు కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్,డిసిసి అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ లు కర్నాటి లింగారెడ్డి, ఐరిగి పెద్దులు,రాజా రమేష్ యాదవ్,పట్టణ పార్టీ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్,కాకునూరి నారాయణ గౌడ్, మజాహర్ మొయినుద్దీన్,పాండు నాయక్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# నామినేషన్ ప్రక్రియకు పకడ్బందీ ఏర్పాట్లు

## కోదాడ మున్సిపాలిటీలో ఎన్నికల హడావిడి



**కోదాడ టౌన్, జనవరి 27 (ప్రజా జ్యోతి):**

రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడంతో కోదాడ మున్సిపాలిటీలో ఎన్నికల హడావిడి మొదలైంది. బుధవారం నుంచి ప్రారంభం కానున్న నామినేషన్ ప్రక్రియకు సంబంధించి మున్సిపల్ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.మంగళవారం కోదాడ మున్సిపాలిటీ కార్యాలయ ప్రాంగణంలో నామినేషన్ ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ రమాదేవి, పట్టణ సీఐ శివశంకర్ కలిసి పరిశీలించారు. నామినేషన్ స్వీకరణకు కేటాయించిన కౌంటర్లు, భద్రతా ఏర్పాట్లు, అభ్యర్థులు మరియు వారి ప్రతినిధులు పాటించాల్సిన మార్గదర్శకాలను వారు సమీక్షించారు.ఈ సందర్భంగా కమిషనర్ రమాదేవి మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారమే నామినేషన్ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.అభ్యర్థులు నిబంధనలకు అనుగుణంగా మాత్రమే నామినేషన్లు దాఖలు చేయాలని సూచించారు. అనుమతించిన సంఖ్యలోనే అభ్యర్థులు, ప్రతినిధులు కార్యాలయానికి రావాలని, శాంతియుత వాతావరణంలో ప్రక్రియ సజావుగా సాగేలా సహకరించాలని కోరారు. పట్టణ సీఐ శివశంకర్ మాట్లాడుతూ, నామినేషన్ ప్రక్రియ సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ శాఖ పకడ్బందీ భద్రతా చర్యలు చేపట్టిందని తెలిపారు. మున్సిపాలిటీ చుట్టూ 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనలకు తావులేకుండా కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. మొత్తంగా కోదాడమున్సిపాలిటీలో నామినేషన్ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు అధికారులు అన్ని విధాలుగా సిద్ధమయ్యారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలో రాజకీయ సందడి పెరుగుతోంది. వారి వెంట పట్టణ ఎస్ఐ సుధీర్ కుమార్, మేనేజర్ రమేష్, డిపిఓ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో ఎంజేపీ విద్యార్థులకు ప్రథమ బహుమతి

## విజేతల్లో 10 మంది సాగర్ గురుకుల విద్యార్థులు

## గోల్కొండ పరేడ్‌లో ఎన్‌సీసీ క్యాడర్ లో గురుకుల విద్యార్థుల విజయం

## హర్షం వ్యక్తం చేసిన ప్రిన్సిపాల్ రవికుమార్

**నాగార్జున సాగర్,జనవరి 27 ప్రజా జ్యోతి**

హైదరాబాద్‌లోని చారిత్రక గోల్కొండ కోటపై జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల విద్యార్థులు సత్తా చాటినట్లు నాగార్జున సాగర్ బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ రవికుమార్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు,ఆయన తెలిపిన వివరాలు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన గణతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా జరిగిన పరేడ్?లో ఎంజేపీ గురుకులాల నుంచి ఎంపిక చేసిన ఎన్?సీసీ క్యాడెట్లు తమ క్రమశిక్షణతో కూడిన కవాతుతో అందరినీ ఆకట్టుకున్నారు,ఈ బృందంలో నాగార్జున సాగర్ బీసీ గురుకుల పాఠశాలకు చెందిన 10 మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటారని ప్రిన్సిపాల్ తెలిపారు,పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి సాధించడంలో కీలక పాత్ర పోషించడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా బహుమతి సాధించిన విద్యార్థులను ఎంజేపీ గురుకుల విద్యా సంస్థల కార్యదర్శి సైదులు,నల్లగొండ ఆర్సీఓ స్వప్న,మరియు ఇతర ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారని తెలిపారు, వేలాది మంది సమక్షంలో మన విద్యార్థులు ప్రథమ బహుమతి అందుకోవడం మాటల్లో వర్ణించలేని అనుభూతిని ఇస్తోంది. రాష్ట్రస్థాయి రిపబ్లిక్ డే పరేడ్ బృందంలో మా పాఠశాల నుంచి విద్యార్థులు ఎంపికై,తమ అద్భుతమైన క్రమశిక్షణతో ఈ విజయాన్ని సాధించారు,చదువుతో పాటు విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను, దేశభక్తిని పెంపొందించడానికి మా గురుకుల సంస్థ అందిస్తున్న ప్రోత్సాహమే దీనికి ప్రధాన కారణం,ఈ విజయం విద్యార్థుల కఠోర శ్రమకు మరియు వారిలోని పట్టుదలకు దక్కిన ప్రతిఫలం ఇంతటి



గొప్ప గౌరవం దక్కడం మా పాఠశాలకే కాకుండా, నాగార్జున సాగర్ ప్రాంతానికి గర్వకారణం ఆయన అని పేర్కొన్నారు,విద్యార్థుల ఈ విజయానికి సహకరించిన ఎన్?సీసీ ఇన్?స్ట్రక్టర్లకు,ఉపాధ్యాయ బృందానికి ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలిపారు.






# పదవ తరగతి విద్యార్థులకు చేయూత..



**నూతనకల్. జనవరి 27(ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామంలోని కట్ట భద్రమ్మ రాజిరెడ్డి మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు గ్రామానికి చెందిన పాల్వాయి అబ్బమ్మ,మల్లయ్య ల కుమారులు పాల్వాయి వెంకన్న, శ్రీనివాస్,బుచ్చిరాములు లు తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం విద్యార్థుల ఉత్తమ ఫలితాల సాధన కోసం ఉపయోగపడే స్టడీ మెటీరియల్స్,పరీక్షల సామాగ్రిని మంగళవారం అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకన్న మాట్లాడుతూ విద్యార్థులకు అందజేసిన స్టడీ మెటీరియల్ పరీక్షలకు ఎంతగానో ఉపయుక్తమవుతుందని,ఎక్కువ మార్కుల సాధనకు ఉపయోగపడతాయని అన్నారు. సర్పంచ్ జయ కుమార్,దాత పాల్వాయి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని, కృషి పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు ఆశీస్సులు అందజేశారు.సీనియర్ ఉపాధ్యాయుడు షాబుద్దీన్ మాట్లాడుతూ పేద పిల్లలకు చేయూతనివ్వడం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగయ్య,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు సైదులు గౌడ్, చంద్రారెడ్డి,గ్రామ యువజన సంఘాల అధ్యక్షులు పరుశురాం, పవన్ రెడ్డి,గ్రామ పెద్దలు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చందా పుల్లమ్మ మృతి పట్ల పెరిక సామాజిక వర్గ ప్రముఖుల సంతాపం

**కోదాడ టౌన్, జనవరి 27 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణానికి చెందిన ప్రముఖులు, దివంగత చందా నర్సయ్య గారి సతీమణి చందా పుల్లమ్మ (85) గారు మంగళవారం శివైక్యం చెందారు. ఆమె మృతి వార్త తెలిసిన వెంటనే పెరిక సామాజిక వర్గానికి చెందిన పలువురు నేతలు మరియు సంఘం ప్రతినిధులు ఆమె నివాసానికి చేరుకుని భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పెరిక హాస్టల్ అధ్యక్షులు డాక్టర్ హసానబాద రాజేష్, గౌరవ అధ్యక్షులు పాయిలి కోటేశ్వర్ రావు మాట్లాడుతూ.. పుల్లమ్మ గారి మరణం ఆ కుటుంబానికే కాకుండా సామాజిక వర్గానికి కూడా తీరని లోటని పేర్కొన్నారు. అనంతరం ఆమె కుమారుడు చందా మోహన్, అల్లుడు మాజీ జెడ్పీటీసీ గన్న చంద్రశేఖర్ మరియు ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో. సంఘం ప్రధాన కార్యదర్శులు సుందరి వెంకటేశ్వర్లు, పెరిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాయిలి వెంకటనారాయణ, అన్నదాన సత్రం ప్రధాన కార్యదర్శి తిపిరిశెట్టి రాజు, మాజీ అధ్యక్షులు బొలిశెట్టి కృష్ణయ్య, పాయిలి జయరామయ్య, దొంగరి శ్రీనివాస్ రావు తదితర ప్రముఖులు ఉన్నారు. పెరిక కుల బాంధవులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పుల్లమ్మ తుది వీడ్కోలు పలికారు.



# ప్రభుత్వ పాఠశాలకు దాతల చేయూత

**హాలియా,జనవరి27(ప్రజా జ్యోతి)**

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని పులిమామిడి గ్రామ సర్పంచ్ మాలే అరుణ సత్యనారాయణ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పులిమామిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో గ్రామానికి చెందిన కందిమల్ల జానారెడ్డి రూ.10 వేల రూపాయలతో లైబ్రరీ పుస్తకాల కోసం రెండు ర్యాకులు మంచినీటి వసతి కోసం మాలే జానరెడ్డి రూ.3 రూపాయలతో ఆట వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి మౌలిక వసంతల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శైలేజ, పాఠశాల కమిటీ చైర్మన్ ధనమ్మ, వార్డు మెంబర్లు నాగమ్మ ఉపాధ్యాయులు నరసింహ చారి, రవీంద్ర చారి,కొల్లు శ్రీనివాస్ రెడ్డి, రవీందర్,సంధ్య,ఉమా రెడ్డి,వినోద తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

**జాతీయ చేనేత అవార్డు గ్రహీతలు గజం నర్మదా నరేందర్**

**సంస్థాన్ నారాయణపురం,**

జనవరి 27, (ప్రజాజ్యోతి) : విద్యార్థులు చదువులో రాణించాలని జాతీయ చేనేత అవార్డు గ్రహీతలు గజం నర్మదా నరేందర్ కోరారు. సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలోని 210 మంది విద్యార్థులకు 60 వేల రూపాయల విలువైన స్కూల్ బ్యాగులను మంగళవారం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి విద్యార్థులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు. గ్రామ సర్పంచ్ గజం అనిత సత్యనారాయణ మాట్లాడుతూ పాఠశాలకు కస్తూరి ఫౌండేషన్ సహకారంతో మర్రి మహేందర్ రెడ్డి పెయింటి ంగ్ వేయించినందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు ఎస్సీ ఎల్లయ్య, ఉపాధ్యాయులు విమల, హేమలత, అంతటి శ్రీను, సునీత, గ్రామ పెద్దలు ప్రజ లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కుంభం రాంనగర్, బీసీ కాలనీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**భూదాన్ పోచంపల్లి, జనవరి 27 (ప్రజాజ్యోతి):**

మున్సిపల్ అభివృద్ధి కార్యక్రమాల కింద ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి రాంనగర్ 11వ వార్డులో యాదవ సంఘ భవన నిర్మాణానికి, 5వ వార్డు బీసీ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన, పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తడక వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, పట్టణ అధ్యక్షులు భారత లవ కుమార్, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ కళ్లెం రాఘవ రెడ్డి, జిల్లా నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, తడక రమేష్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, బాత్క శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.2



## తెలంగాణ ఉద్యమానికి అంకితభావం చూపిన మల్లయ్య వీడ్కోలు

**భూదాన్ పోచంపల్లి, జనవరి 27 (ప్రజాజ్యోతి):**

మున్సిపాలిటీలోని ముక్తాపూర్? గ్రామానికి చెందిన మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు పోతగళ్ల మల్లయ్య అనారోగ్యంతో మంగళవారం కన్నుమూశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన చురుకుగా పాల్గొని, ఉద్యమకారుల కార్యక్రమాల ద్వారా రాష్ట్ర సాధనలో తన అంకితభావాన్ని ప్రతిబింబించారు. మల్లయ్య గతంలో గ్రామంలో జరిగిన వంటావార్పు కార్యక్రమాలు, ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ నిర్వహించిన శవయాత్రలలో చురుకుగా పాల్గొని, గుండు గుండు గీయించుకుని ఉద్యమానికి తన ప్రత్యేక మద్దతును అందించారు. ఆయన సేవలను స్మరించి, గ్రామంలో విషాదం అలుముకుంది. స్థానికులు, ఉద్యమ సహచరులు ఆయన అంకితభావాన్ని, ప్రజల కోసం చేసిన కృషిని గుర్తు చేసి, ఆయన కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు.



## ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న రమేష్

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అందజేత

సంస్థాన్ నారాయణపురం,

జనవరి 27, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం ఉపాధి హామీ పథకం కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేస్తున్న ఉప్పరగొని రమేష్ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగిగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకంలో ఉప్పరగొని రమేష్ ఉద్యోగం చేస్తున్నాడు. అతని సేవలను గుర్తించిన అధికారులు 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయిలో ఉత్తమ ఉద్యోగిగా అవార్డును ప్రశంస పత్రాన్ని రమేష్ కు అందజేశారు. ఉత్తమ అవార్డును అందుకున్న రమేష్ ను పలువురు అభినందించారు.



# మున్సిపల్ సమస్యలకు బీజేపీ వినతి



**భూదాన్ పోచంపల్లి, (ప్రజాజ్యోతి):**

పట్టణ కేంద్రంలో బీజేపీ పట్టణ నాయకులు మున్సిపల్ కార్యాలయంలో ప్రజా సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు త్రాగునీటి సమస్య పరిష్కారం, స్మశానవాటిక పునరుద్ధరణ, డ్రైనేజీ సమస్య పరిష్కారం, నేతబజార్ చేనేత కళాకారులకు కేటాయింపు, మరియు ఉపయోగంలో లేని డబుల్ బెడ్?రూమ్ ఇళ్లను పేదలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బి.ప్రతాప్, పాశం భాస్కర్, ఎన్నం శివకుమార్, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం, పట్టణ కార్యదర్శి ఏలే శ్రీనివాస్, గొలనుకొండ ప్రభాకర్, చెరుకు వెంకటేష్, మాజీ సర్పంచ్ నోముల గణేష్, కొంగరి బాలనర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంక్ ఉద్యోగులకు ఐదు రోజుల పని దినాలను అమలు చేయాలి

**భారీ బైక్ ర్యాలీ నిర్వహించిన బ్యాంక్ ఉద్యోగులు**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 27(ప్రజాజ్యోతి):ప్రభుత్వ రంగ బ్యాంకులకు ఐదు రోజుల పని దినాలను అమలు చేయాలని ఎస్బీఐ ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు ఐతగాని మహేష్ అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలో ఐదు రోజుల పని విధానాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బ్యాంకు ఉద్యోగులు భారీ బైక్ ర్యాలీతో పాటు సమ్మె నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారంలో ప్రతి శనివారం సెలవు ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పది




సంవత్సరాల క్రితం బ్యాంకు మేనేజ్మెంట్ అంగీకరించడం జరిగిందని అన్నారు.రెండు సంవత్సరాల క్రితం కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని, ఇంత వరకు అమలు చేయడం లేదని అన్నారు. బ్యాంక్ ఉద్యోగుల హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాటం కొనసాగిస్తామని ప్రకటించారు.అన్ని బ్యాంకుల యూనియన్ ల సంయుక్త ఆధ్వర్యంలో సమ్మెను నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆఫీసర్ అసోసియేషన్ సెక్రటరీ సిహెచ్.భాస్కర్, యూనియన్ బ్యాంక్ సెక్రటరీ నరేష్, కెనరా బ్యాంక్ సెక్రటరీ సట్టు రామకృష్ణ, ఉద్యోగులు పాల్గొన్నారు.



# సొంత నిధులతోక్రీడా దుస్తులు అందజేసిన ఇల్యాస్ మొహమ్మద్




**భువనగిరి,రూరల్ జనవరి 27**

(ప్రజాజ్యోతి)77వ ఘనతంత్ర దినోత్సవం సందర్బంగా భువనగిరి మండలం లోని అనంతారం ప్రభుత్వ,పాఠశాల లో స్పోర్ట్స్ఆడే,విద్యార్థిని విద్యార్థులకు క్రీడా,దుస్తులను తన సొంత నిధులతో అందజేసిన యాదాద్రి, భువనగిరి జిల్లా యూత్ ఐకాన్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఇల్యాస్ మొహమ్మద్ ఈ సందర్బంగా వారు మాట్లాడుతు విద్యార్థులు బాగ చదువుకొని ఉన్నత స్థాయిలో మంచి ఉద్యోగం సంపాదించి నలుగురికి సహాయం చేయాలనీ అన్నారు.అదే విధంగా చదువుకునే విద్యార్థుల కు నా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు.అలాగే పాఠశాల హెడ్ మాస్టర్ మాట్లాడుతు నిరుపేద



విద్యార్థులకు సొంత నిధులు ఖర్చు చేసి క్రీడా దుస్తులు అందజేయడం చాలా గొప్ప విషయమని ఇటువంటి సేవాగుణం అతి కొద్ది మందికే ఉంటుందని అందులో మొదటి గ ఇల్యాస్ మొహమ్మద్ కలిగి ఉన్నారని ఆ అల్లాహ్ దీవెన ల వల్ల నిరు పేద ప్రజలను మరియు విద్యార్థులను ఆదుకునే ఎల్యాస్ చల్లగా ఉండాలని అన్నారు. అలాగే దాతలు అందించే సహకారాన్ని విద్యార్థులు వినియోగించుకొని బాగ చదువుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ పల్లెపాటి నాగరాని రాజా లింగం,ప్రధాన ఉపాధ్యా య్యులు రంగ రాజన్ మరియు ఉప సర్పంచ్ వడ్డే బోయిన వెంకటేష్,వార్డు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పొట్ట లావణ్య, మాజీ ఎంపిటిసి సామల వెంకటేష్ మాజీ సర్పంచ్ చిందం మల్లికార్జున్ వార్డు మెంబర్లు, మరియు, ఉపాధ్యాయులు చంద్రయ్య శోభారాణి,రేణుక వెంకట్ నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## సీతారాంపురంలో నూతన సబ్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన

**గుండాల, జనవరి 27 (ప్రజా జ్యోతి):**

గుండాల మండలంలోని సీతారాంపురం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న విద్యుత్తు సబ్?స్టేషన్ నిర్మాణ పనులకు బుధవారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు గుండాల మండల విద్యుత్తు శాఖ ఏఈ అంబాల నరసింహ తెలిపారు.ఈ కార్యక్రమానికి ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య 28వ తేదీ బుధవారం రోజున సీతారాంపురం గ్రామానికి విచ్చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన,నిరంతర విద్యుత్తు సరఫరా అందించడమే లక్ష్యంగా ఈ నూతన సబ్?స్టేషన్?ను నిర్మిస్తున్నట్లు తెలిపారు. సబ్?స్టేషన్ ఏర్పాటుతో విద్యుత్తు సమస్యలు తగ్గి,రైతులు,గృహ వినియోగదారులు, వాణిజ్య కార్యకలాపాలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యుత్తు శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొననున్నట్లు ఏఈ అంబాల నరసింహ వెల్లడించారు.



# ఉద్యోగుల సంక్షేమం హక్కుల సాధనకు నిరంతర పోరాటం

## టీజీఓఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు



సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 27(ప్రజాజ్యోతి):ఉద్యోగుల సంక్షేమం, హక్కుల సాధనకు టీజీఓఎస్ నిరంతర పోరాటం కొనసాగిస్తుందని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలో ఆ సంఘ జిల్లా అధ్యక్షులు భూపాల్ రెడ్డి, కార్యదర్శి భూక్య పాండు నాయక్ ల ఆధ్వర్యంలో రూపొందించిన 2026 డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల హక్కుల సాధనకు జరిగే పోరాటంలో టీజీఓఎస్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు.రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో సంఘ కమిటీలను వేసి బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు.సంఘం బలోపేతంలో ప్రతి ఉద్యోగికి భాగస్వామి కావాలని కోరారు.ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ఇప్పటికే సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని, వాటి పరిష్కారం కోసం కూడా త్వరలో కార్యచరణ రూపొందించి ముందుకు సాగుతామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ నాగేందర్, జిల్లా కోశాధికారి రవికుమార్, రాష్ట్ర సెంట్రల్ అసోసియేషన్ బాధ్యులు భట్టు గోపి, జిల్లా బాధ్యులు బి.రవి, మనోహర్, స్వప్న, జాన్ పాషా, రాంబాబు, పద్మావతి, దేవ బిక్షం, సంతోష్ కుమార్, యాదగిరి, ఉదయ్ కుమార్, మల్లేశం, శ్యాంసుందర్ ప్రసాద్, కృష్ణ గౌడ్, జగదీష్ కుమార్, మల్సూర్ దాసరి, రమేష్ దీన్ దయాల్, జయచంద్ర, ఉమా మహేష్, జిల్లా ఈసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ అవగాహనా సదస్సు

## ముఖ్య అతిధులుగా హాజరైన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఎస్పీ అక్షంక్ష్ యాదవ్ అడిషనల్ ఎస్పీ లక్ష్మి నారాయణ డిఎస్పీలు పటోళ్ల మధు సుధన్ రెడ్డి, శ్రీనివాస్ నాయుడు



**భువనగిరి,జనవరి 27**

(ప్రజాజ్యోతి)భువనగిరి పట్టణంలోని వివేరా హోటల్ కాన్ఫరెన్స్,మీటింగ్ హాల్లో అరైవ్ అలైవ్ ప్రోగ్రాం లో భాగంగ,యాదాద్రి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,మరియు యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ,అక్షాంశ్ యాదవ్ మరియు అడిషనల్ ఎస్పీ లక్ష్మీ నారాయణ మరియు అడిషనల్,కలెక్టర్



యాదాద్రి భువనగిరి,భాస్కర్ రావు ఆర్ డీ ఓ కృష్ణ రెడ్డి,మరియు యాదాద్రి డిఎస్పి శ్రీనివాస్ నాయుడు మరియుచౌటుప్పల్ డిఎస్పి మధుసూదన్ రెడ్డి మరియు భువనగిరి టౌన్ యెస్ హెచ్ ఓ రమేష్ సార్ మరియు,టౌన్ ఎస్సై లక్ష్మీనరసయ్య మరియు వివిధ పోలీస్ స్టేషన్లో సంబంధించిన ఎస్ హెచ్ ఓ లు మరియు పలువు సిబ్బంది భువనగిరి,జిల్లా ఆసుపత్రి సిబ్బంది మరియు ఆటో డ్రైవర్లు మరియు వివిధ రోడ్డు ప్రమాదాల్లో మరణించిన భాదితుల,కుటుంబాలు మరియు రోడ్డు ప్రమాదం లో గాయపడిన భాదితులు మరియు జిల్లా ఆసుపత్రి సిబ్బంది,వివిద గ్రామాల సర్పంచులు మొదలైన వారితో సమావేశాన్ని నిర్వహించి,రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ మరియు రోడ్డు భద్రత అవగాహన గురించి సమావేశాన్ని నిర్వహించారు, ఈ సందర్బంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సీటు బెల్టు ధరించి,మరియు హెల్మెట్లు ధరించి వాహనాలు నడపాలని అన్నారు.అదే విధంగా లిక్కర్ తాగి వాహనాలు నడప కూడదని,రోడ్డు నియమ నిబంధన లు పాటించాలని అన్నారు.అలాగే ఎస్పీ అక్షంక్ష్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు,హెల్మెట్ మరియు సీటు బెల్ట్ తప్పనిసరి గా ధరించాలి మరియు సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని తెలిపారు. నిబంధన లు ఉల్లంగించిన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను ఎగర వేయాలి

## టికెట్లు రాని వాళ్లకు తగిన న్యాయం చేస్తాం

## అన్ని వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

## బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ - వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్



హాలియా,జనవరి27(ప్రజా జ్యోతి)

మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. సోమవారం హాలియా పట్టణంలోని లక్ష్మీ నరసింహ గార్డెన్స్ లో మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన మున్సిపల్ సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాలియా,నందికొండ మున్సిపాలిటీలలో గల 24 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ దశాబ్ద కాలం పాటు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని అప్పుల కుప్పలుగా మార్చారని వడ్డీలు కట్టడానికి కోట్ల రూపాయలు పోతున్నాయని ఆయన దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తున్నామని తెలిపారు. విద్యారంగంలో పెను మార్పులు చేయడం కోసం సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజాపాలన అని గుర్తుంచుకోవాలని,అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా పనిచేసి రెండు మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తామని తెలిపారు. మున్సిపాలిటీలో కేవలం 12 వార్డులు ఉన్నప్పటికీ ఆశావాహులు అధికంగా ఉండటంతో సర్వే ప్రకారం గెలిచే అభ్యర్థులకు టిక్కెట్లు అందజేస్తామని చెప్పారు. టికెట్ దక్కని వారు నిరుత్సాహపడకుండా పార్టీ అభ్యర్థులు గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. అంతకుముందు 12 మంది దివ్యాంగులకు ట్రై సైకిళ్లు స్కూటీలు అందజేశారు కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్,డిసిసి అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ లు కర్నాటి లింగారెడ్డి, ఐరిగి పెద్దులు,రాజా రమేష్ యాదవ్,పట్టణ పార్టీ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్,కాకునూరి నారాయణ గౌడ్, మజాహర్ మొయినుద్దీన్,పాండు నాయక్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# చందా పుల్లమ్మ మృతికి మాజీ ఎమ్మెల్యే బొల్లం నివాళులు





కోదాడ రూరల్ జనవరి 27 (ప్రజా జ్యోతి)

కోదాడ పట్టణ పరిధిలోని 22వ వార్డుకు చెందిన చందా పుల్లమ్మ అనారోగ్యంతో మృతిచెందడం పట్ల కోదాడ మాజీ ఎమ్మెల్యే మరియు బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మంగళవారం వారి నివాసానికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే, పుల్లమ్మ గారి భౌతికకాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. దశాబ్దాలుగాఆ కుటుంబంతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. పుల్లమ్మ మృతి వారి కుటుంబానికి తీరని లోటని ఆయన పేర్కొన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ పరామర్శలో మాజీ ఎమ్మెల్యే వెంట మునగాల బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తొగర్ రమేష్, సుంకరి అజయ్ కుమార్, మాజీ కౌన్సిలర్ కోట మధు, దొంగరి శ్రీనివాస్, సుధాకర్, బాధే రామలింగయ్య, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుడు గంగాధర్ కు మాజీ ఎమ్మెల్యేల ఘన నివాళులు

మిర్యాలగూడ, జనవరి 27,( ప్రజాజ్యోతి ):

స్వాతంత్ర సమరయోధుడు, మాజీ సైనికుడు తిరునగరు గంగాధర్ 6వ వర్ధంతి పురస్కరించుకొని మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద గలఆయన విగ్రహానికి మాజీ శాసనస సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు , తిప్పన విజయసింహ రెడ్డి లు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలోచింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అన్నభీమోజు నాగార్జున చారి, మగ్దూమ్ పాషా, పెద్ది శ్రీనివాస్ గౌడ్, మాజీద్, హతిరాం నాయక్, కోలా రామస్వామి, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, గయాజ్ , కోటేశ్వరరావు, ముఖేష్, ధైద వెంకటేష్, చౌదరి, బాలే షహీద్, మాలోతు రవీందర్ నాయక్, మొండికత్తి లింగయ్య, కోలా నాగరాజ్, కృష్ణ, పాల్గొన్నారు.



# గ్రామఅభివృద్దే లక్ష్యం.. సర్పంచ్ మల్లికార్జున్

నూతనకల్.జనవరి 27 (ప్రజా జ్యోతి):

గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు నూతనకల్ సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ తెలిపారు. మంగళవారం నూతనకల్ స్మశాన వాటిక లోని గదులకు సుమారు 20 వేల రూపాయలు వెచ్చించి డోర్లను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సురేందర్,గోవర్ధన్ గ్రామ ప్రజలు తదితరులున్నారు.



# సైదులు మృతి -- గ్రామానికి తీరని లోటు

గరిడేపల్లి,జనవరి 27(ప్రజా జ్యోతి):

సూర్యాపేట జిల్లా,గరిడేపల్లి మండలం,వెంకట్రాంపురం గ్రామానికి చెందిన ఎల్లబోయిన సైదులు (46) మంగళవారం మృతి చెందడం గ్రామంలో తీవ్ర విషాదా న్ని నింపింది. సైదులు మరణం గ్రామానికి తీరని లోటుగా గ్రామస్తు లు పేర్కొంటున్నారు. సాదాసీదా స్వభావంతో,అందరితో కలిసి మెలిసి ఉండి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా,మాజీ వార్డ్ మెంబర్ సైదులు గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ మంచి పేరు సంపాదించారు. అవసరంలో ఉన్నవారికి ఎల్లప్పుడూ సహాయం చేస్తూ,పెద్దల గౌరవాన్ని,చిన్నల అభిమానాన్ని పొందిన వ్యక్తిగా ఆయన గుర్తింపు పొందారు. అలాంటి వ్యక్తిని కోల్పోవడం గ్రామానికి తీరని లోటని,ఆయన కుటుంబానికి ఈ దుఃఖాన్ని భరించే శక్తిని దేవుడు ఇవ్వాలని గ్రామస్తు లు ప్రార్థిస్తున్నారు. సైదులు మృతి వార్త తెలియగానే గ్రామంలోని పలువురు ప్రముఖులు, బంధువు లు స్నేహితులు కుటుంబాన్ని పరామర్శించి తమ సంతాపాన్ని తెలియజేశారు. సైదులు ఆత్మకు శాంతి చేకూరాలని,వారి కుటుంబా నికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమం లో టిడిపి మండల అధ్యక్షుడు నాగయ్య,గ్రామ మాజీ సర్పంచ్ గాలి రామకృష్ణ యాదవ్,పాతకోటి లింగారెడ్డి,టిడిపి,బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పక్కాప్రణాళికతో పోలీస్ శాఖ సన్నద్ధం

### జాతర కోసం విధుల్లో 13వేల మంది పోలీసులు

### డ్రోన్లు, ఏఐ సహకారంతో శాంతిభద్రతల నిర్వహణ

### విధుల్లో ఉమ్మడి జిల్లా ఎస్పీలు, ఏసీపీలు, డీసీపీలు, డీఎస్పీలు

**ములుగు,**

మేడారం జాతరలో అత్యంత కీలకమైనది పోలీస్ శాఖనే. ట్రాఫిక్‌తో పాటు శాంతిభద్రతల భారం ఆ శాఖపైనే ఉండటంతో పోలీసులు అత్యాధునిక టెక్నాలజీని వాడుతున్నారు. జాతరలో 13వేల మంది పోలీసు సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోని ఎస్పీలు, ఏసీపీలు, డీసీపీలు, డీఎస్పీలు కూడా విధుల్లో చేరుతున్నారు. బుధవారం నుంచి నాలుగు రోజులపాటు మేడారం మహాజాతర ఘనంగా జరగనుంది. లక్షలాదిగా వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం 8 జోన్లు, 42 సెక్టర్లుగా జాతరను విభజించి విస్తృతంగా ఏర్పాట్లు చేసింది. 21 శాఖలకు చెందిన 42,027 మందికి పైగా ఉద్యోగులు, సిబ్బంది మేడారంలో విధులు నిర్వహిస్తున్నారు. ప్రధానంగా జాతరలో ఎలాంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా పోలీసులు ఏఐ సహకారంతో అత్యాధునిక డ్రోన్లు, సీసీ కెమెరాలతో సన్నద్ధం అవుతున్నారు. అలాగే 20 లక్షల మంది భక్తులను సురక్షితంగా జాతరకు చేర్చేందుకు ఆర్టీసీ కార్యాచరణ రూపొందించింది. భక్తులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు వైద్య, ఆరోగ్యశాఖతో పాటు నీటిపారుదలశాఖ, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ తదిరత శాఖలన్నీ కూడా సిద్ధమయ్యాయి. భక్తులకు సెల్ సిగ్నల్స్ సమస్య ఉత్పన్నం కాకుండా భారీగా మొబైల్స్ టవర్లు ఏర్పాటు చేస్తున్నారు. గత జాతరలో సుమారు 30వేల మంది భక్తులు తప్పి పోయిన నేపథ్యంలో ఈసారి జియోట్యాగ్ బెస్ట్ మిస్సింగ్ పర్సన్స్ ట్రాకింగ్ వ్యవస్థను తీసుకవచ్చారు. వృద్ధులు, పిల్లలకు పస్రా, తాడ్వాయి మార్గాల్లో క్యూఆర్ కోడ్ గల జియోట్యాగ్‌లను కడుతారు. దీంతో ఎవరైనా తప్పిపోయినా ఈ ట్యాగ్‌ను స్కాన్ చేస్తే వివరాలు తెలిసిపోతాయి. శబరిమలలో విజయవంతమైన ఈ విధానాన్ని ప్రస్తుతం మేడారంలో అమలు చేస్తున్నారు. అలాగే శాంతిభద్రతలను దృష్టిలో పెట్టుకుని 12క్రైమ్ బృందాలను ఏర్పాటు చేశారు. అలాగే పాత నేరస్తులను గుర్తించేందుకు అస్పత్రి ప్రాంగణాలు, పార్కింగ్ ప్రాంతాల్లో ఫేస్ రికగ్నిషన్ సాంకేతికతను వినియోగిస్తున్నారు. అపుమానస్పద వస్తువులను గుర్తించే రియల్ టైమ్ అలర్ట్ సిస్టమ్‌ను కూడా సిద్ధం చేశారు. అలాగే టీజీ క్వెస్ట్ అత్యాధునిక ఏఐ డ్రోన్ వ్యవస్థను జాతరలో వినియోగిస్తున్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, ఎవరు తప్పిపోకుండా, సురక్షిత జాతర లక్ష్యంగా ఏఐ డ్రోన్లు జాతరలో గస్తీ నిర్వహించ నున్నాయి. అలాగే జాతరలో 450 సీసీ కెమెరాలు, 20 డిస్‌ప్లే ప్యానల్స్ వినియోగిస్తున్నారు. కౌడ్ కౌంటింగ్ కెమెరాలు, ఫెస్ రికగ్ననైజేషన్ కెమెరాలను కూడా క్యూలైన్‌లు, అధికంగా భక్తులు ఉండే ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నారు. అలాగే 42 పార్కింగ్ స్థలాలు, 37 హోల్డింగ్ పాయింట్లను ఏర్పాటు చేశారు. వరంగల్ నుంచి పస్రా వరకు నాలుగు కిలో మీటర్లకు ఒకటి చొప్పున పోలీస్ ఔట్ పోస్టులను ఏర్పాటు చేశారు. అలాగే పస్రా నుంచి మేడారం వరకు రెండు కిలో మీటర్లకు ఒకటి చొప్పున పోలీస్ ఔట్‌పోస్టులను ఏర్పాటు చేశారు. అలాగే మొబైల్ పెట్రోలింగ్ టీమ్‌లు, మఫ్టీ టీమ్‌లను కూడా ఏర్పాటు చేశారు. 11 క్రేన్లు, 20 జేసీబీలను కూడా సిద్ధంగా ఉంచారు. ములుగు ఎస్పీ సంగ్రామ్‌సింగ్ పాటిల్ నేతృత్వంలో పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారు.

# 'పుర ' షెడ్యూల్ వచ్చింది.. ఇక హడావుడి షురూ ..!

### నేటి నుండి నామినేషన్లు ఇప్పటికే వార్డుల్లో జోరుగా ప్రచారాలు













**మిర్యాలగూడ, జనవరి 27,( ప్రజాజ్యోతి ):**

ఆసక్తిగా ఎదురుచూస్తున్న పుర ఎన్నికల షెడ్యూల్ ను ప్రభుత్వం ప్రకటించింది. గ్రేడ్ – 1 మున్సిపాలిటీ అయిన మిర్యాలగూడ లో ఎన్నికల హడావుడి నేటి నుండి ఊపందుకొనుంది. మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 48 వార్డులు ఉండగా, 93,320 మంది ఓటర్లుఉన్నారు. వారిలో పురుషులు 45,128 మంది కాగా మహిళలు 47,878 మంది, ఇతరులు 14 మంది గా ఉన్నారు. 48 వార్డులకు గాను 144 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు అధికారులు. మిర్యాలగూడ మున్సిపాలిటీకి ఇప్పటికే చైర్మన్ పీఠం తో సహా వార్డుల రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. ఇప్పటికే ఎన్నికల నిర్వహణ సిబ్బందికి శిక్షణ పూర్తి చేశారు అధికారులు. నామినేషన్లు స్వీకరించేందుకు అనుకూలంగా మున్సిపల్ కార్యాలయం సమీపంలోని అంబేద్కర్ ఎస్సీ భవన్, జ్యోతిరావు పూలే బీసీ భవన్ లలో ఏర్పాట్లు చేశారు. ఒక్కో భవనంలో 24 వార్డులకు గాను నామినేషన్లు స్వీకరణ కు 24 టేబుల్స్ ఏర్పాటు చేశారు. ఏ భవనంలో ఏ ఏ వార్డు నామినేషన్లు స్వీకరించనున్నారో రిజర్వేషన్ల తో సహా ప్లెక్సీ లు ఏర్పాటు చేశారు. నామినేషన్ల స్వీకరణకు 16 మంది రిటర్నింగ్ అధికారులు, మరో పదహారు మంది అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు తో పాటు అదనంగా నలుగురు చొప్పున అధికారులను రిజర్వులో ఉంచినట్లు కమిషనర్ జి.శ్రీనివాస్ తెలిపారు. ఇప్పటికే ఆయా ప్రధాన రాజకీయ పార్టీలు అభ్యర్థులను ఎంపిక చేయటం తో వారు ముందుగానే వార్డులలో ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ఎలాగైనా ఈసారి మున్సిపల్ పీఠం దక్కించుకోవడం కోసం కాంగ్రెస్,బిఆర్ఎస్ లు వ్యూహాలకు పదునుపెట్టి ముందుకు దూసుకుపోతున్నాయి.ఎన్నికల షెడ్యూల్ ఖరారు కావడంతో ఇక మిర్యాలగూడ పట్టణంలో పురపోరు హీటెక్కనుంది.

# మండల స్థాయి సీఎం కప్ క్రీడలను సద్వినియోగం చేసుకోవాలి..ఎంపీడీవో సునీత

**నూతనకల్. జనవరి 27 (ప్రజా జ్యోతి):**

ఈనెల 29న మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సీఎం కప్ క్రీడలను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సునీత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయిలో కబడ్డీ,ఖోఖో, వాలీబాల్,అథ్లెటిక్స్ క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులు సీఎం క్రీడలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలోని యువత, పాఠశాలల విద్యార్థులు మండల స్థాయిలో జరిగే క్రీడలలో ప్రతిభ కనబరిచి నియోజకవర్గ స్థాయిలో జరిగే సీఎం కప్ క్రీడలకు ఎంపిక కావాలని కోరారు. క్రీడాకారులు సీఎం కప్ పోర్టల్ లో రిజిస్టర్ ను పొంది వ్యాయామ ఉపాధ్యాయులు నాగేందర్, కల్పన,సమత లకు రిపోర్ట్ చేయాలని కోరారు.

